ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ
అన్ని నియోజకవర్గాల్లో
విజ్ఞాన్ పత్రికకు
విలేఖరులు కావలెను
ఫోన్ నెం. 9951775293

VIGNAN PATRIKA

APTEL/2024/89102

# విజ్ఞాన్ పత్రిక

తెలుగు దినపత్రిక (Telugu Daily Paper)

సంపుటి : 02 సంచిక : 78 ఎడిటర్ : కలికి ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం 20 ఏప్రిల్ 202 పేజీలు : 04 వెల : 02

## విపిఆర్ పుట్టిన రోజున మహిళా సాధికారతకు పెద్దపీట

- కోవూరు మహిళలకు కుట్టు మిషన్లను, తోపుడు బండ్ల పంపిణీ
- స్వయం ఉపాధితో కుటుంబాలకు ఊతం
- హర్షం వ్యక్తం చేస్తున్న లబ్ధిదారులు.. విపిఆర్ చల్లగా ఉండాలని ఆకాంక్ష



**విజ్ఞాన్ దినపత్రిక టౌన్ రిపోర్టర్ :** ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడంలోనూ, సమాజ సేవలోనూ తమదైన ముద్ర వేసిన వేమిరెడ్డి దంపతులు మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నెల్లూరు నగరంలోని విపిఆర్ నూతన క్యాంప్ కార్యాలయంలో భారీ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళకు స్వయం ఉపాధి కల్పించే దిశగా వేమిరెడ్డి దంపతులు ఈ వేడుకలను మహిళా సాధికారతకు వేదికగా మార్చారు. ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని 110 మంది మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్లను అందజేశారు. చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగించే 17 మంది పేదలకు తోపుడు బండ్లను ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేతుల మీదుగా అందచేశారు. నిరుపేదల కష్టాలను గుర్తించి వారి కాళ్ళ మీద వారు నిలబడేలా ఉపాధి కల్పించిన వేమిరెడ్డి దంపతులకు కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు అందుకున్న లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియచేసారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నిండు నూరేళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా ఆశీర్వదించారు. పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేలా జన్మదిన వేడుకలను నిర్వహించడమే కాకుండా మహిళా సాధికారతే లక్ష్యంగా తమ దాతృత్వాన్ని చాటుకున్న వేమిరెడ్డి దంపతుల సేవలపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోంది.

## ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గంజాం రాఘువేంద్ర..!

–"బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలి."
– ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సూచన..!



**వింజమూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ఏప్రిల్ 19:** వింజమూరులో ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులైన గంజాం రాఘవేంద్ర మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, తనకు కల్పించిన అవకాశానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర విద్య , ఐటీ శాఖ మంత్రిమరియు తెలుగుదేశం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, తనపై నమ్మకం ఉంచి ఈ పదవి రావడానికి సహకరించిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కి గంజాం రాఘవేంద్ర కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ, ఉదయగిరి నియోజకవర్గానికి చెందిన గంజాం రాఘవేంద్ర రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమితులవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో, భక్తిశ్రద్ధలతో నిర్వర్తించి మరిన్ని ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## బండ లాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

– గ్రామాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు వెల్లడి



బ్రహ్మంగారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా కావలి రూరల్ మండలం రుద్రకోట గ్రామంలో ఏర్పాటు చేసిన సాంప్రదాయ ఎడ్ల బండ లాగుడు పోటీలను కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి గారు శనివారం ప్రారంభించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు స్థానిక నాయకులు, పోటీల నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రుద్రకోట గ్రామం ఎప్పటి నుంచో వ్యవసాయానికి, ఎద్దుల పెంపకానికి పేరుగాంచిందని పేర్కొన్నారు. రుద్రకోటతో పాటు బ్రాహ్మణక్రాక, గౌరవరం గ్రామాలు వ్యవసాయ పరంపరను నిలబెట్టిన గ్రామాలుగా గుర్తింపు పొందాయని తెలిపారు. ఇప్పటికీ ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తూ యువత ఎద్దుల పట్ల గౌరవాన్ని చాటుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే అన్నారు. బ్రహ్మంగారి విగ్రహ ప్రతిష్టకు ముందు ఎద్దులను గౌరవిస్తూ నిర్వహించిన బండల పోటీలు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించాయని చెప్పారు. ఆధునిక యంత్రాలు వచ్చినా, మనం తినే అన్నం వెనుక ఎద్దుల కష్టమే ఉందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. సనాతన ధర్మంలో గోవులకు, ఎద్దులకు ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేస్తూ ప్రతి ఇంటిలో గోవును పూజించే సంప్రదాయాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు. గోవు సంచరించే ప్రాంతం పుణ్యభూమిగా మారుతుందని, గోవుల సంరక్షణ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుందని తెలిపారు. తాను కూడా వ్యవసాయ కుటుంబానికి చెందినవాడినని, ఎద్దుల పట్ల తనకున్న అనుబంధం వల్లే ఈ కార్యక్రమంలో స్వయంగా పాల్గొన్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన దేవస్థాన కమిటీ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామాభివృద్ధి విషయంలో ఇప్పటికే 90 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. చెరువు అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. సమీప ప్రాంతాల్లో పరిశ్రమలు రావడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. రాజకీయాలు ఎన్నికల సమయంలో మాత్రమే ఉండాలని, మిగతా సమయాల్లో గ్రామాభివృద్ధికి అందరూ కలిసి పని చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. రుద్రకోట గ్రామాన్ని దత్తత తీసుకున్నానని, గ్రామాభివృద్ధికి ఎప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. చివరగా ఎద్దులను కొట్టకూడదని, అవి మన జీవనాధారమని గుర్తుచేస్తూ, సంక్రాంతి సందర్భంగా ఎద్దులను పూజించే సంప్రదాయాన్ని కొనసాగించాలని ప్రజలకు సూచించారు. గ్రామాల్లో జరిగే జాతరలు, పండుగలు మన సంస్కృతికి ప్రతీకలని, వాటిని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, యువత పాల్గొన్నారు.

## రక్తదానంతో మరొకరికి పునర్జన్మ

- నా పుట్టిన రోజున సామాజిన సేవా కార్యక్రమం నిర్వహించడం సంతోషకరం
- జిపిఆర్ కల్యాణ మండపంలో రక్తదాన శిబిరం ప్రారంభించిన వేమిరెడ్డి దంపతులు.



**విజ్ఞాన్ దినపత్రిక టౌన్ రిపోర్టర్** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా జనసేన నాయకులు గుడి హరికుమార్ రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరు జి.పి.ఆర్ కళ్యాణ మండపంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ మెగా రక్తదాన శిబిరాన్ని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి దంపతులు రక్తదాన శిబిర నిర్వాహకులు గుడి హరికుమార్ రెడ్డి ని అభినందించారు. రక్తదానం చేసినవారిని ఆప్యాయంగా పలకరించారు. అనంతరం వేదికపై ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా నా పుట్టిన రోజున ఆడంబరాలకు దూరంగా.. హరికుమార్‌రెడ్డి, కేతంరెడ్డి వినోద్‌రెడ్డి ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. క్యాంప్‌లో పాల్గొన్న నారాయణ బ్లడ్ బ్యాంక్, రెడ్ క్రాస్, నోవా, ప్రభుత్వ ఆసుపత్రివారికి కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం అనేది ప్రాణాన్ని కాపాడే గొప్ప కార్యం. మనం ఇచ్చే రక్తం.. మరో ముగ్గురి జీవితాన్ని నిలబెడుతుందన్నారు. గత సంవత్సరం ఇదే రోజున తన పుట్టిన రోజున జరిగిన బ్లడ్ క్యాంపులో దాదాపు 1500 యూనిట్లు రక్తదానం చేశారన్నారు. అవి కొన్ని నెలల వరకు ప్రజలకు ఉపయోగపడ్డాయని చెప్పారు. ఇప్పుడు కూడా దాదాపు 750 యూనిట్లు సేకరించనున్నారని చెప్పారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ఈ రక్తదాన శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ దాతలిచ్చే ఒక బాటిల్ రక్తం ప్రమాద బాధితులకు, ప్రసవ సమయంలో తల్లులకు, తలాసీమియా మరియు క్యాన్సర్‌తో పోరాడుతున్న చిన్నారులకు కొత్త జీవితాన్ని ఇద్దుందన్నారు. రక్తదానం చేస్తే బలహీనపడతామనేది అపోహ మాత్రమేనని రక్తం ఇచ్చిన వెంటనే శరీరం కొత్త రక్త కణాలను వేగంగా ఉత్పత్తి చేస్తుంది, దీనివల్ల దాతలు మరింత చురుగ్గా మారుతారన్నారు. ఈ శిబిరంలో సుమారు 300 మందికి పైగా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. నోవా బ్లడ్ బ్యాంక్, రెడ్ క్రాస్ మరియు జి.జి.హెచ్ బ్లడ్ బ్యాంక్ బృందాలు రక్త సేకరణలో పాల్గొన్నాయి. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రక్తదాతలను ప్రత్యేక్షంగా కలిసి, వారిని అభినందించారు. ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు గుడి హరికుమార్ రెడ్డి ని ప్రత్యేకంగా ప్రశంసించారు.

## లేగుంటపాడు లో ఘనంగా జరిగిన వీ పి ఆర్ జన్మదినోత్సవ వేడుకలు

– విపిఅర్ అమృత ధార పేరుతో ప్రజల దాహార్తి తీరుస్తున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలంటూ నినాదాలు.
– విపిఅర్ అమృత ధార వాటర్ ప్లాంట్ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు.




**విజ్ఞాన్ దినపత్రిక కోవూరు రిపోర్టర్** కోవూరు మండలం లేకుంటపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యాల మోహన్ ఆధ్వర్యంలో పేదల పాలిటి పెన్నిధి మన నెల్లూరు పార్లమెంట్ సభ్యు లు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజల దాహార్తి తీర్చే కార్యక్రమంలో భాగంగా విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు అయి ఉన్న విపిఆర్ అమృత ధార వాటర్ ప్లాంట్ వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు విపిఆర్ అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ధార్మిక సేవా రంగాలలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. విపిఆర్ విద్యా, వైద్యం, వికాసం, ప్రజల దాహతి తీర్చే విపిఆర్ అమృత ధార , కంటి వెలుగు ప్రసాదించే విపిఆర్ నేత్ర ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి వి పి ఆర్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు గుర్తుచేసుకున్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి , తెలుగుదేశం నాయకులు పోలంరెడ్డి వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి అమ్మ గొప్ప మనసు



ఏప్రిల్ 20న సీఎం చంద్రబాబు 76వ పుట్టినరోజు సందర్భంగా, నారా భువనేశ్వరి అమ్మ గారు, అన్న క్యాంటీన్లకు రూ.76 లక్షల విరాళం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన చెక్కు క్యాంప్ కార్యాలయంలో సీఈవోకు అందించారు. ఆ రోజున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 269 అన్న క్యాంటీన్లలో ప్రజలకు పూర్తిగా ఉచితంగా భోజనం అందించాలని ఆమె కోరారు మూల్పురి సాయి కళ్యాణి తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి సిబిఎన్ గారి సేవకుడు

## ఉత్తర ఆంధ్ర లో ఉదయించిన సూర్యుడు, స్వాతంత్ర సమరయోధుడు



**కావలి, విజ్ఞాన్ పత్రిక :** సర్దార్ గౌతు లచ్చన్న 20వ వర్ధంతి కార్యక్రమం కావలి డివిజన్ గౌడ సంఘం అధ్యక్షుడు పంది పెనుగొండయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది కావలి పట్టణం లోని టీటీడీ కళ్యాణమండపం దగ్గర గౌతు లచ్చన్న గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కావలి డివిజన్ అధ్యక్షులు పంది పెనుకొండయ్య మాట్లాడుతూ రాజకీయాల్లో మరియు ప్రజల్లో మచ్చలేని మహా నాయకుడిగా ప్రజలచే సర్దార్ గా కీర్తింపబడిన వ్యక్తి గౌతు లచ్చన్న గారు అని , అనేక ఉద్యమాలు చేసి ప్రజలకు చైతన్యం కలిపించిన బీసీల పోరాట యోధుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో కావలి పట్టణ అధ్యక్షులు తుళు ్ళరు శ్రీనివాసులు, జిల్లా గౌడ సంఘం నాయకులు జంపాని వంశీ గౌడ్ , మీా గౌడ్ , సందు భరత్ కుమార్ గౌడ్ యువ నాయకులు దినేష్ గౌడ్ , కోసూరి వెంకటేశ్వర్లు గౌడ్ కావలి పట్టణ కార్యదర్శి తాత వెంకటేశ్వర్లు గౌడ్ రవి గౌడ్ తదితరులు గౌడ సంఘం నాయకులు, మరియు గౌతు లచ్చన్న అభిమానులు పాల్గొన్నారు.

# జ్ఞానం

సాధారణ లోక జ్ఞానం
వ్యవహార జ్ఞానం అనేది
ప్రకృతి మనిషికి ప్రసాదించిన
గొప్ప వరాలుగా భావించాలి
సునిశితమైన పరిశీలన
భావావేశ సమస్థితి
విభిన్న అనుభవాల ద్వారా
వచ్చిన జ్ఞానాల కలయిక
ఏదైనా ఒక పద్దతిలో
భావావేశాలకు లోను కాకుండా
హేతు బద్దంగా ప్రతి స్పందించి
సమంజసమైన
వివేకవంతమైన
నిర్ణయం తీసుకోగలిగే
సమర్ధతను వ్యవహార జ్ఞానం
వ్యవహార జ్ఞానం ఉన్న వ్యక్తి
మంచి చెడుల యొక్క
విచక్షణ కలిగి ఉంటాడు
ప్రతి వ్యక్తిలో ఉండేటటువంటి
వ్యవహార జ్ఞానమనేది
హేతు బద్దతకు మూలం
ఇది మనిషి జీవితంలోని
భౌతిక విషయాల ద్వారా
చిన్న పెద్ద అంశాలను
ఉన్నతమైన, నిమ్నమైన
అంశాలను నడిపించే
యధార్ధాన్ని తెలుసుకునేలా
చేస్తుంది.



**రచన : కె.మురళీమోహన్ రాజు**
**నెల్లూరు.**
**చరవాణి : 9866179385**

## జె.వి.వి ఆధ్వర్యంలో దివ్యాంగులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ..!



నెల్లూరు జిల్లా గూడూరు స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనము నందు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దివ్యంగ సోదరులకు ముఖ్యఅతిథి మాజీ కౌన్సిలర్ తూపిలి ప్రకాశం గారి చేతుల మీదుగా దివ్యాంగులకు కూరగాయలు గుడ్లు పంపిణీ చేయడమైనది. తూపిలి ప్రకాశం గారు మాట్లాడుతూ జన విజ్ఞాన వేదిక వారు గత మూడు సంవత్సరముల నుండి విభిన్న ప్రతిభావంతులకు కూరగాయలు, గుడ్లు పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమం అని ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన మునిగిరీష్ గారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ఇంత మంచి కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు జే.వి.వి సభ్యులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రాబోయే రోజుల్లో నేను కూడా జె.వి.వి వారితో కలిసి సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ సహకరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్రప్రసాద్, నాగరాజు, చెంచు నారాయణ, రామ మోహన్, పురుషోత్తమరావు, జగదీష్, రజనీకాంత్, అరుణ్ కుమార్, షణ్ముగం జానా సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కు శుభాకాంక్షలు ఏడవ వార్డు నాయకులు



నెల్లూరు జిల్లా గూడూరు గూడూరు నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయబడ్డారు ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు ఉపాధ్యక్షుడు చిల్లకూరు రవికుమార్ మరియు క్రిస్టియన్ సెల్ కార్యదర్శి ధన్యాసి విజయకుమార్ పాల్గొన్నారు

## నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మరియు వారి మిత్రబృందం.



నగర డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ గారి ఆధ్వర్యంలో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి జన్మదిన సందర్భంగా ఎంపి కార్యాలయంలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని కలిసి భారీ గజమాలతో సత్కరించి, అనంతరం సర్వమత పెద్దలతో ప్రార్ధనలు జరిపి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నెల్లూరు నగర డిప్యూటీ మేయర్ పి. రూప్ కుమార్ యాదవ్, నగర మేయర్ దేవరకొండ సుజాత అశోక్, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కలికి శ్రీధర్ రెడ్డి, నిశ్చల్ కుమార్ రెడ్డి, అచ్చాల శ్రీనివాసులు రెడ్డి తదితరులు. ఈ సందర్భంగా రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాలాంటి యువకులకు ఒక ఆశాదీపంగా ఉన్నటువంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో, ఆ కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులుఉండాలని కోరుకుంటున్నాను. మాలాంటి వారి జీవితాల్లో వెలుగులు నింపేటటువంటి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గోగుల నాగరాజు, నాయకులు అల్లంపాటి జనార్ధన్ రెడ్డి మైనార్టీ నాయకులు హాజీ, జమ్మళ్ళ వినోద్, కార్తీక్, పొడమేకల సురేష్, సురేష్ సుధీర్ తదితరులు పాల్గొన్నారు...

## జననేత పవన్ కళ్యాణ్ ఆరోగ్యం, కోసము రాజరాజేశ్వరి దేవస్థానము లో 101 టెంకాయలు కొట్టిన నాయకులు

**-ప్రత్యేక పూజలు నిర్వహణ .**



జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లికి చిన్న శస్త్ర చికిత్స జరిగి ప్రస్తుతం ఆయన ఆరోగ్యంగా ఉన్నారని తెలిసింది.. ఆయన పూర్తి ఆయురారోగ్యాలతో కోలుకొని, తిరిగి ప్రజా జీవితంలో అడుగుపెట్టాలని కోరుకుంటూ, నెల్లూరు జిల్లా జనసేన పార్టీ ఆధ్వర్యంలో ఈరోజు ఉదయం 9 గంటలకు శ్రీ రాజరాజేశ్వరి దేవస్థానం నందు ఆయన పేరు మీద 101 టెంకాయలు కొట్టి,పూజా కార్యక్రమము జరిగినది.. ఈ కార్యక్రమంలో జిల్లా జనసేన పార్టీ నాయకులు నూనె మల్లికార్జున్ యాదవ్, చిట్టమూరు ప్రవీణ్ కుమార్ రెడ్డి, కారంపూడి కృష్ణారెడ్డి. ఝాన్సీ మీడియాతో మాట్లాడారు ప్రతి ఒక్కరుపవన్ కళ్యాణ్ ఆయురారోగ్యాలతో కోలుకొని ప్రజాజీవితంలో అడుగు పెట్టాలని ఆ దేవునికి పూజలుచేసి ఆకాంక్షిచారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కారంపూడి కృష్ణారెడ్డి ఏటూరి రవికుమార్, పప్పు సాయి కృష్ణ రిషి యాదవ్ పవన్ యాదవ్ ,షైక్ కరీం హేమచంద్ర యాదవ్, నాగేంద్ర బాలు,వర్షా చలం రాజేష్, పిల్లెల సురేంద్ర, రాజేష్ ప్రకాష్, ప్రసాద్, సాయి భరత్, చంటి, మహేష్ మరియు వీర మహిళలు ఎమ్మెస్ నందిని కామాక్షి ఝాన్సీ భూలక్ష్మి నాగవల్లి శిరీష రమణమ్మ రాజ్యలక్ష్మి ఆఫీస్ ఇంచార్జ్ జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేటలో జరిగే పోలేరమ్మ జాతరకు పగడాల శివప్రదీప్ విరాళం

**మాజీ ఎంపీ,సూళ్లూరుపేట నియోజకవర్గం ఇంచార్జి, సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ తండ్రి నెలవల సుబ్రమణ్యం చేతులు మీదుగా పోలేరమ్మ ఆలయ చైర్మెన్ సుబ్బారావుకు విరాళం అందజేత**




తిరుపతి జిల్లా నాయుడుపేట లో మే నెల 5, 6 వ తేదీలలో అత్యంత వైభవంగా జరిగే పోలేరమ్మ జాతరకు నాయుడుపేటకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త టెక్సమో మోటార్స్, ఆక్వా గ్రూప్ డీలర్స్ పగడాల శివ ప్రదీప్ 61,116 రూపాయలు విరాళంగా అందించారు, ఈ విరాళాన్ని మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం చేతుల మీదుగా పోలేరమ్మ టెంపుల్ చైర్మన్ నానబాల సుబ్బారావు గారి మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యం లో అందచేసారు..ఈ కార్యక్రమం లో హంసా.పృథ్వి చంద్ , గాదిరెడ్డి గోపి, కృష్ణారెడ్డి , బాబు, బిఎల్ శ్రీను , ఎ సశ్రీనివాసులు వై జనార్దన్ యాదవ్, అమరేంద్ర యాదవ్ తదితరులు పాల్గొన్నారు...

# నెల్లూరు మాగుంట లేఔట్ లో దాదాపు 19 ఎకరాలు అన్యాక్రాంతం అయింది.

**-తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సుప్రీం కోర్టులో పోరాటం చేస్తున్నాం.**
**-అన్యాక్రాంతం అయిన ప్రతి అంగుళం భూమిని తిరిగి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నా.**
**-ప్రజల మేలు కోసం ఇచ్చిన భూములు అన్యాక్రాంతం చేయడం సరికాదు.**
**-కూతమి ప్రభుత్వంలో ముస్లింలకు అన్ని విధాల అండగా ఉన్నాం.**
**-ముస్లిం లకు ఇంకా చేయాల్సింది చాలా ఉంది. సీఎం చంద్రబాబు తో చర్చిస్తాం.**
**-రాబోయే రోజుల్లో ముస్లింలకు మంచి జరిగే విధంగా వారి హక్కులు వారికి దక్కే విధంగా చర్యలు తీసుకుంటాం**
**– ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్.**



నెల్లూరు నగరంలోని చిన్న బజారు లో గల అబ్బాస్ అలీ ఖాన్ మసీదు నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. మొట్టమొదటి నమాజు ను నూతన మసీదులో చదివారు. అనంతరం అబ్దుల్ అజీజ్ మీడియాతో మాట్లాడుతూ, 1985 లో అబ్బాస్ అలీ ఖాన్ మసీదును నిర్మించారని, ముస్లిం ల సంక్షేమం కోసం దాతలు ఈ మసీదుకు అనేక ఆస్తులు ఇచ్చి ఉన్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయని, నెల్లూరు లో కూడా అనేక వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతం అయ్యాయని, నెల్లూరు మాగంట లేఔట్ లో దాదాపు 19 ఎకరాలు అన్యాక్రాంతం అయ్యిందని తెలిపారు. తిరిగి స్వాధీనం చేసుకునేందుకు సుప్రీంకోర్టులో పోరాటం చేస్తున్నామని తెలిపారు. అన్యాక్రాంతమైన ప్రతి అంగుళం భూమిని వెనక్కి తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ప్రజల మేలు కోసం ఇచ్చిన భూములను అన్యాక్రాంతం చేయడం సరికాదని అన్నారు. మంత్రి నారాయణ సహకారంతో వక్ఫ్ బోర్డ్ స్థలంలో 20 కోట్లతో ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మిస్తున్నామని తెలిపారు. మంత్రి నారాయణ రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సహకారంతో వరస ఇద్దరు గాల్లో 18 కోట్లతో షాహి మసీదు నిర్మిస్తున్నామని తెలిపారు. హజ్ యాత్రికులకు లక్ష సబ్సిడీ అందిస్తున్నామని, విజయవాడ నుంచి 335 మంది హజ్ యాత్రకు బయలుదేరి వెళ్లారని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో మైనారిటీలకు అన్ని విధాల అండగా ఉన్నామని ఇంకా చేయాల్సింది చాలా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో చర్చించి రాబోయే రోజుల్లో ముస్లింలకు మంచి జరిగే విధంగా వారి హక్కులు వారికి దక్కే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి మైనారిటీ నాయకులు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ..!





**నెల్లూరు ఏప్రిల్ 19 :** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా, ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సేవలు, ప్రజల పట్ల ఉన్న అంకితభావం, నాయకత్వ లక్షణాలను కొనియాడుతూ మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.అలాగే, ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో నిండిన దీర్ఘాయుష్షుతో నిండు నూరేళ్లు సంతోషంగా జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, భవిష్యత్తులో మరింత ప్రజాహితం చేసే కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగించాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు. అలాగే కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులుగా ఎన్నికైన శుభ సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కాకర్ల సురేష్ వారిని మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి, హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## గిరిజన విద్యార్థులతో విపిఆర్ దంపతుల సందడి

**- ఆటోగ్రాఫ్‌లు చేసిన విపిఆర్ దంపతులు**
**- చిన్నారుల అభివృద్ధికి ఊతం**




ప్రజాసేవకు, నిస్వార్థ రాజకీయం తోడై.. పదవుల కోసం కాకుండా పదిమందికి మేలు చేయాలనే తపనతో వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం. అందుకే ఆయన జన్మదినం సందర్భంగా ఇందుకూరుపేటలో ఉన్న గిరిజన విద్యార్థులకు టీషర్ట్స్, ప్యాంట్స్, షూస్, క్రీడా కిట్లు అందించి వారిని ప్రోత్సహించారు వేమిరెడ్డి దంపతులు. ఆదివారం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి జన్మదినం సందర్భంగా అనిల్ గార్డెన్స్‌లో గిరిజన విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడారు. వారితో సరదాగా కొద్దిసేపు గడిపి వారికి ఆటోగ్రాఫ్‌లు ఇచ్చారు. గిరిజన విద్యార్థుల పట్ల ఆయన చూపించిన ఔదార్యం సేవా తత్పరతకు అద్దం పడుతోంది. గిరిజన బిడ్డలు చదువులోనే కాదు సరైన ప్రోత్సాహం అందిస్తే క్రీడల్లో కూడా రాణించి అద్భుతాలు సృష్టించగలరన్నారు. భవిషత్తులో ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులకు ఏ అవసరమొచ్చినా తాను ఆదుకుంటామని చెప్పారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతమ్మ తమ పట్ల ప్రత్యేక చొరవ తీసుకొని విలువైన క్రీడా సామగ్రి అందచేయడం పట్ల గిరిజన విద్యార్థులు ఆనంద పరవశులయ్యారు. తమ గురించి ఇంతలా పట్టించుకున్న నాయకుడిని చూడటం ఇదే తొలిసారి అని వారు ఉద్వేగానికి లోనయ్యారు. ఈ సందర్భంగా గిరిజన విద్యార్థులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వెల్లువెత్తిన ఆనందం.. ఉప్పొంగిన అభిమానం







**-పండుగలా విపిఆర్ జన్మదిన వేడుకలు**
**- అభిమాన నాయకుడికి అభినందనల వెల్లువ.**
**- విపిఆర్ క్యాంప్ కార్యాలయానికి పోటెత్తిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు**
**- జై విపిఆర్ నినాదాలతో మార్మోగిన ప్రాంగణం**
**- కేక్ కటింగులతో, గజ మాలలతో విపిఆర్ దంపతులకు సన్మానాలు**

**విజ్ఞాన్ జన పత్రిక టౌన్ రిపోర్టర్** దానగుణ సంపన్నులు, జిల్లా అభివృద్ధి సాధకులు, పేద ప్రజల ఆశాజ్యోతి.. ?నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు అంబరాన్నంటాయి. ఎంపికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపేందుకు జిల్లా నలుమూలల నుంచి రాజకీయ ప్రముఖులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలిరావడంతో నెల్లూరులోని విపిఆర్ క్యాంప్ కార్యాలయం జనసందోహంగా మారింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, నగర మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆంజనేయులు రెడ్డి, జనసేన జిల్లా నాయకులు నూనె మల్లికార్జున యాదవ్ వంటివారితో పాటు ఇతర ప్రముఖులు, వివిధ అసోసియేషన్ ప్రతినిధులు విపిఆర్ ని కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. నెల్లూరు సిటీ, రూరల్, ?ఆత్మకూరు, ఉదయగిరి, కావలి, కందుకూరు మరియు కోవూరు నియోజకవర్గాలకు చెందిన తెలుగుదేశం, జనసేన మరియు బిజెపి ముఖ్య నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు మరియు మార్కెటింగ్ కమిటీ చైర్మన్లు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ అభిమాన నాయకుడికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. దాంతో కార్యాలయం ప్రాంగణమంతా జై విపిఆర్, విపిఆర్ నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో దద్దరిల్లింది. కేవలం రాజకీయ నేతలే కాకుండా, హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మత పెద్దలు స్వయంగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, వేమిరెడ్డి కి ఆశీర్వచనాలు అందజేశారు. వేలాదిగా తరలివచ్చిన నాయకులు, అభిమానుల కోలాహలంతో విపిఆర్ క్యాంప్ కార్యాలయ ప్రాంగణం పండుగ వాతావరణాన్నితలపించింది.

## పీఎంపీ, ఆర్ఎంపీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాకర్ల..!



**నెల్లూరు విజ్ఞాన్ దినపత్రిక రిపోర్టర్ ఏప్రిల్ 14** నెల్లూరు నగరంలోని నారాయణ మెడికల్ కాలేజీ ప్రాంగణంలో ఉన్న ఏపీజే అబ్దుల్ కలాం ఆడిటోరియం నందు "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ -- గ్రామీణ వైద్యుల పాత్ర" అనే ముఖ్య అంశంతో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పీఎంపీ, ఆర్ఎంపీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు టి.డి. జనార్ధన్ హాజరై, వీరి చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేయడం ద్వారా ఈ సభను సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పోషిస్తున్న సేవలను ఎంతో ప్రశంసించారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్నట్లుగా వైద్య సదుపాయాలు అందుబాటులో లేని గ్రామీణ ప్రాంతాల్లో, ప్రజలకు తొలి వైద్య సహాయం అందించడంలో వీరు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అనేక సందర్భాల్లో ప్రాణాపాయం నుంచి ప్రజలను రక్షించడంలో వీరి సేవలు అమూల్యమైనవని పేర్కొన్నారు. అలాగే, గ్రామీణ వైద్యులు తమ పరిధిలోని నిరుపేద ప్రజలకు సేవాభావంతో ప్రాథమిక వైద్యం అందించాలని, రోగుల ఆరోగ్య పరిస్థితిని సమగ్రంగా అంచనా వేసి, వ్యాధి తీవ్రతను బట్టి అర్హత కలిగిన నిపుణులైన వైద్యుల వద్దకు పంపించడం ద్వారా వారికి మెరుగైన చికిత్స అందేలా చూడాలని సూచించారు. ఈ విధంగా గ్రామీణ స్థాయిలో మొదటి దశ వైద్య సేవలు సమర్థంగా అందితే, రాష్ట్రంలో మొత్తం ఆరోగ్య వ్యవస్థ మరింత బలపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# నెల్లూరు క్రీడాకారులు జాతీయ స్థాయికి ఎదగాలి

**- ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన కోవూరు కు చెందిన సతీష్ లెవెన్స్, నెల్లూరుకు చెందిన ఎస్ ఎస్ ఆర్ టీమ్.**
**- క్రీడలను ప్రోత్సహించడానికి విపిఆర్ ఫౌండేషన్ కృషి.**
**- ఇకపై ప్రజల మధ్యే జన్మదినం జరుపుకుంటాను.**
**- ఆర్థిక సమస్యలున్నా సంక్షేమం అభివృద్ధికి ఆటంకం లేకుండా సీఎం చంద్రబాబు పరిపాలన చేస్తున్నారు.**
**- ప్రజా సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి చూపుతున్న చొరవ అభినందనీయం : నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.**



చదువుతో పాటు క్రీడల పట్ల కూడా విద్యార్థులు ఆసక్తి చూపాలన్నారు నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పార్లమెంటరీ స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం చేసేందుకు బుచ్చిరెడ్డి పాళెం మండలం రేబాల గ్రామానికి విచ్చేసిన వేమిరెడ్డి దంపతులకు టిడిపి నాయకులు మరియు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. స్థానిక ఆంజనేయ స్వామి ఆలయానికి వెళ్లిన వెళ్లిన వేమిరెడ్డి దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి నిలువెత్తు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ టోర్నమెంట్ లో కోవూరు కు చెందిన సతీష్ లెవెన్ ప్రథమ బహుమతి అందుకోగా ద్వితీయ మరియు తృతీయ స్థానాలలో నెల్లూరుకు చెందిన చీా=, కోవూరుకు చెందిన కీరా 11 జట్లు గెలుచుకున్నాయి. కోవూరు కింగ్స్ 4 వ స్థానంలో నిలిచింది. ఈ క్రికెట్ లీగ్ లో అత్యుత్తమ ప్రతిభ చూపిన బెస్ట్ బ్యాట్స్ మెన్ గా అవినాష్, బెస్ట్ బౌలర్ మరియు మ్యాన్ ఆఫ్ ద టోర్నమెంట్ గా ట్రోఫీలతో పాటు 10 వేళా రూపాయల నగదు పొందారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ పిల్లలను క్రీడలు ప్రోత్సహించాలని తల్లి తండ్రులకు సూచించారు. కోవూరు కు చెందిన రేవంత్ రెడ్డి అనే క్రికెట్ క్రీడాకారుడు జాతీయ స్థాయికి ఎదగతాడని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి సంవత్సరంప్రజల మధ్యే జన్మదిన వేడుకలు జరుపుకుంటానని ఎంపీ వేమిరెడ్డి గారు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా సంక్షేమం మరియు అభివృద్ధి కార్యక్రమాలకు ఆటకం లేకుండా పరిపాలన చేస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు గారి పాలనా దక్షతను ఆయన కొనియాడారు. నెల్లూరు జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఎంపి వేమిరెడ్డి గారు ఆకాంక్షించారు. కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి గారు ప్రజా సమస్యల పట్ల చూపుతున్న చొరవను ఆయన అభినందించారు. క్రీడాకారులకు తమ వంతు ప్రోత్సాహం అందిస్తామన్నారు. అనంతరం ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారి జన్మదినం సందర్భంగా రేబాల గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన డాక్టర్ అర్జున్ రెడ్డి యూత్ సభ్యులను కొనియాడారు. ఎంపి వేమిరెడ్డి గారి జన్మదినం సందర్భంగా కోవూరు నియోజకవర్గ పరిధిలోని మహిళా ఉద్యోగినులతో ఆత్మీయ పలకరింపు, మహిళలకు కుట్టు మిషన్లు, తోపుడు బండ్లు అందజేత తదితర సేవా కార్యక్రమాల గురించి తెలిపారు. అనంతరం విపిఆర్ ఫౌండేషన్ ద్వారా 2016 నుంచి విపిఆర్, విద్య, విపిఆర్ వైద్యం, విపిఆర్ అమృతధార పేరిట ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్లు విపిఆర్ వికాసం పేరిట క్రీడాకారులకు అందిస్తున్న ప్రోత్సాహం తదితర వివరాలను ఆమె వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి జన్మదినం సందర్భంగా విడవలూరు మండలంలో ప్రారంభించనున్న విపిఆర్ నేత్ర ద్వారా అందిస్తున్న ఉచిత కంటి పరీక్షలు, కంటి అద్దాల పంపిణి సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోషల్ మీడియా ప్రభావంలో పడకుండా యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని కోరారు. పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని 7 నియోజకవర్గాల నుచి 56 జట్లు పాల్గొనడం చాలా సంతోషంగా వుందని ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్న క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ గెలుపు ఓటములు అనేవి నాణేనికి ఉన్న రెండు పార్శ్వాలు లాంటివన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అర్జున్ రెడ్డి గారు మాట్లాడుతూ యువత సన్మార్గంలో నడిచేందుకు క్రీడలు దోహదపడతాయన్నారు. ఈసారి ఒక్క క్రికెటే కాకుండా కబడ్డీ పోటీలు కూడా నిర్వహించి గ్రామీణ క్రీడలకు పెద్ద పీట వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డి పాళెం మండల మరియు రేబాల గ్రామ టిడిపి నాయకులు, బిజెపి, జనసేన నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొన్నారు.

## పూర్తి అవగాహన కలిగి ఉండాలి



**నెల్లూరు విజ్ఞాన్ పత్రిక :** ఫైర్ సర్వీస్ వారోత్సవాలలో భాగంగా 6వ రోజు జఎజ ఉదయగిరి ప్రభుత్వ హాస్పిటల్, శివాలయం ఎదురుగా, ఉదయగిరి పట్టణం నందు ఉదయగిరి కేంద్ర అగ్నిమాపక అధికారి శ్రీ ఐ. హరిబాబు గారి ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది టఅతీవ వఞఅఅస్త్రబఅంష్ట్రవతీం ( జూ2,ఐజూ), ఎమర్జెన్సీ ఎస్కేపింగ్, ఆపరేషన్ ష్ట్రమఫ్వతీ వశ్రీవఙతీఅ-ఝశ్రీ ప్రమాదల గురించి,ఆక్సిజన్ సిలిండర్స్ గురించి , కేర్లెస్ స్మోకింగ్, ఫైర్ హాజర్డ్స్, ఎలక్ట్రికల్ సేఫ్టీ గురించి ఫైర్ ప్రెవేన్షన్ డెమోనిస్ట్రేషన్ ఇవ్వటమైనది. అలాగే కరపత్రాలు పంపిణి చేసి, పోస్టర్లు అతికించి హాస్పిటల్ సిబ్బంది చేత ప్రాక్టికల్ గా నివారణ చర్యలు చేపించడమైనది. ఈ సందర్బంగా హిస్పిటల్ డాక్టర్ మరియు మరియు సిబ్బంది చేత అగ్నిమాపక సిబ్బంది టఅతీవ వఞఅఅస్త్రబఅంష్ట్రవతీం వాడకం గురించి , అత్యవసర ఎస్కేపింగ్ మొదలగు వాటి గురించి హాస్పిటల్ సిబ్బందికి చేసి చూపించారు. ఉదయగిరి కేంద్ర అగ్నిమాపక అధికారి ఐ. హరిబాబు గారు మాట్లాడుతూ హాస్పిటల్ సిబ్బంది అందరు టఅతీవ వఞఅఅస్త్రబఅంష్ట్రవతీం వాడకం, వఎవతీస్త్రవఅఎ వంఝజూఅఅస్త్ర గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలి అని, తగు జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు.

# బాడీ బిల్డింగ్ రంగానికి 'కావలి' కేరాఫ్ అడ్రస్ కావాలి

**- కావలి యువత రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలి**
**- కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి**



**నెల్లూరు విజ్ఞాన్ పత్రిక** బాడీ బిల్డింగ్ రంగానికి కావలి పట్టణం కేరాఫ్ అడ్రస్ కావాలని కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి ఆకాంక్షించారు. కావలి పట్టణంలో నిర్వహించిన బాడీ బిల్డింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన డాక్టర్ బెజవాడ రవికుమార్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా బెజవాడ రవికుమార్, జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన మనోహర్ రెడ్డిని హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాడీ బిల్డింగ్ క్రీడకు కావలి ప్రాంతానికి ఉన్న అనుబంధాన్ని ప్రస్తావించారు. గతంలో నేషనల్ ఛాంపియన్‌గా నిలిచిన శేషయ్య వారసత్వాన్ని కొనసాగిస్తూ, ఇప్పుడు డాక్టర్ రవికుమార్ రాష్ట్ర స్థాయి అధ్యక్షుడిగా ఎదగడం గర్వకారణమని అన్నారు. యువకుడు జగన్ వ్యాయామశాలను ఏర్పాటు చేసి ప్రతి సంవత్సరం క్రీడాకారులను ప్రోత్సహిస్తూ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. చిన్న వయస్సులోనే క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తున్న జగన్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. బాడీ బిల్డింగ్ కేవలం శరీరాకృతి మాత్రమే కాకుండా క్రమశిక్షణ, నియంత్రణ, పట్టుదల కలిగిన క్రీడ అని ఎమ్మెల్యే చెప్పారు. జీవితంలో విజయం సాధించాలంటే డెడికేషన్, మోటివేషన్, ప్లానింగ్ అవసరమని, స్పోర్ట్స్‌మన్ స్పిరిట్ ప్రతి ఒక్కరికి అవసరమని వివరించారు. డాక్టర్ రవికుమార్ వ్యక్తిత్వాన్ని ఉదాహరణగా చూపుతూ, ఒక వ్యక్తి ప్రొఫెషనల్, ఫ్యామిలీ, సోషల్, రెలీజియస్ లక్ష్యాలను సమతుల్యంగా సాధించాలి అని సూచించారు. ఈ నాలుగు లక్ష్యాలలో రవికుమార్ విజయవంతంగా నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కావలి అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే, భవిష్యత్తులో జరిగే బాడీ బిల్డింగ్ కార్యక్రమాలకు తమ వంతు సహకారం 5 లక్షలు అందిస్తానని తెలిపారు. కావలి యువత రాష్ట్ర స్థాయిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. డాక్టర్ రవికుమార్ నాయకత్వంలో బాడీ బిల్డింగ్ క్రీడ మరింత అభివృద్ధి చెందాలని, కావలి పేరు రాష్ట్రవ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిలవాలని ఆకాంక్షించారు.

# ఎం పి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబాల్లో సంతోషాన్ని నింపిన రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు



నెల్లూరు రాజ్యసభ సభ్యులు సేవాతాత్పరులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కావలి పట్టణం తుఫాన్ నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహణ కార్యదర్శి ,మాజీ ఏ ఎం సి చైర్మన్ మలిశెట్టి వెంకటేశ్వర్లు సహకారంతో 40 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బియ్యం ,కూరగాయలు పంపిణీ చేయడంతో పాటు100 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాత మాజీ ఎ ఎం సి చైర్మన్ మలిశెట్టి. వెంకటేశ్వర్లు, ఏ ఎమ్ సి చైర్మన్ పోతుగంటి అలేఖ్య,పోతుగంటి శ్రీకాంత్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మలిశెట్టి.విజయలక్ష్మి, కుందుర్తి కిరణ్ కుమార్, సంయుక్త సేవా సంస్థ సభ్యులు నేలటూరి శివప్రసాద్ రెడ్డి, సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర మరియు వి పి ఆర్ అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం దాత మలిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేవాతాత్పరులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబాలకు అండగా నిలవడం తనకెంతో సంతోషంగా ఉందని అన్నారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజకీయాల్లోకి రాకముందే సమాజానికి ఎంతో సేవలందించారని తెలిపారు. ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా ఉంటూనే తన సొంత నిధులతో ఎంతో మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లు ఇచ్చారని,వాటర్ ప్లాంట్లు పెట్టించారని, కంటి ఆపరేషన్లు చేయిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతూ అనేక మందికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. కార్యక్రమాన్ని ఎంతో చక్కగా ఏర్పాటు చేసిన సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఆటో డ్రైవర్ సురేంద్రను అభినందించారు. ఎ సి సి చైర్మన్ పోతుగంటి అలేఖ్య మాట్లాడుతూ వి పి ఆర్ పుట్టినరోజు సందర్భంగా పేద కుటుంబాలకు అండగా నిలిచిన మలిశెట్టి వెంకటేశ్వర్లును అభినందించారు. వి పి ఆర్ మహోన్నత వ్యక్తి అని, సమాజమే దేవాలయం అని నమ్మే గొప్ప వ్యక్తి అని కొనియాడారు. విపిఆర్ విద్య,విపిఆర్ అమృత ధార,విపిఆర్ నేత్ర ఇలా అనేక రకాల సేవలను జిల్లా వ్యాప్తంగా కొనసాగిస్తూ ఎన్నో కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నారని తెలిపారు

# రష్యా చమురుపై అమెరికా యూటర్న్

## మరో నెల రోజుల పాటు ఆంక్షలు పొడగింపు

## రష్యా చమురుపై అమెరికా కీలక నిర్ణయం

## మరో నెల రోజుల పాటు ఆంక్షల సడలింపు పొడిగిస్తూ ప్రకటన



ప్రపంచ ఇంధన మార్కెట్లలో కొనసాగుతున్న అస్థిరత మధ్య రష్యా చమురు విషయంలో అమెరికా వెనక్కి తగ్గింది. రష్యా చమురు కొనేందుకు ఇచ్చిన సడలింపును పొడిగించే ప్రసక్తే లేదని రెండ్రోజుల క్రితం ప్రకటించిన అగ్రరాజ్యం తాజాగా యూటర్న్ తీసుకుంది. రష్యా పెట్రోలియం ఉత్పత్తులపై మరో నెల రోజుల పాటు ఆంక్షలను సడలించింది. ఈ మేరకు అమెరికా ఆర్థికశాఖ ప్రకటన విడుదల చేసింది. ఈ నిర్ణయం గ్లోబల్ ఎనర్జీ సరఫరా గొలుసులో ఏర్పడిన ఒత్తిడిని తగ్గించేందుకు తీసుకున్నట్లు అమెరికా అధికారులు తెలిపారు.ఈనెల 17 లేదా అంతకంటే ముందే నౌకల్లో లోడైన చమురును మాత్రమే కొనుగోలు చేయాలని అమెరికా ఆర్థికశాఖ ఉత్తర్వులో పేర్కొంది. వచ్చే నెల 16 వరకు ఆంక్షల సడలింపు ఉంటుందని తెలిపింది. ఈ నెల రోజుల పాటు రష్యా పెట్రోలియం ఉత్పత్తులను ప్రపంచ దేశాలు కొనుగోలు చేయొచ్చని స్పష్టం చేసింది. కానీ అన్ని దేశాలకు ఈ సడలింపు వర్తించదు తెలిపింది. ఇరాన్, ఉత్తర కొరియా, క్యూబాకు చెందిన వ్యక్తులు, సంస్థలు లేదా జాయింట్ వెంచర్లతో ఎలాంటి లావాదేవీలు జరపడానికి ఈ లైసెన్స్ కింద అనుమతి ఉండదని వివరించింది.ట్రంప్ సర్కార్ 180 డిగ్రీల యూటర్న్ ట్రంప్ సర్కార్ తీసుకున్న నిర్ణయంపై డెమొక్రాటిక్ సెనేటర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిని సిగ్గుచేటుగా పేర్కొంటూ, ఇది అమెరికా విదేశాంగ విధానంలో 180 డిగ్రీల యూటర్న్ అని విమర్శించారు. సీనియర్ డెమొక్రాట్ నాయకులు జీన్న షాహీన్, చక్ షూమర్, ఎలిజబెత్ వారెన్ సంయుక్త ప్రకటనలో ట్రంప్ పరిపాలన తీసుకున్న నిర్ణయాన్ని ఖండించారు.రష్యా చమురు విక్రయాలకు సంబంధించిన రష్యా జనరల్ లైసెన్స్ 134 పునరుద్ధరించడం ద్వారా ఆంక్షల ప్రభావం తగ్గించారని ఆరోపించారు. అమెరికా ట్రెజరీ మంత్రి స్కాట్ బెసెంట్ కొన్ని రోజుల క్రితం ఇచ్చిన ప్రకటనలో రష్యా, ఇరాన్ చమురు లావాదేవీలకు సంబంధించిన సాధారణ లైసెన్స్‌ను ఇక పొడిగించబోమని చెప్పారు. అయితే తాజా నిర్ణయం ఆ మాటలకు విరుద్ధంగా ఉందని డెమొక్రాట్లు పేర్కొన్నారు. గ్లోబల్ రాజకీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా ఇరాన్‌తో సంబంధిత పరిస్థితులు రష్యాకు ఆర్థిక లాభం చేకూరుస్తున్నాయని సెనేటర్లు ఆరోపించారు. మార్చిలో రష్యా చమురు ఆదాయం గణనీయంగా పెరిగిందని వారు తెలిపారు.రష్యాపై ఆంక్షలు విధించాలని డిమాండ్ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధాన్ని ప్రస్తావిస్తూ ట్రంప్ నిర్ణయంపై డెమొక్రాటిక్ సెనేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వారం రష్యా భారీ వైమానిక దాడులు జరిపి 18 మంది మరణానికి కారణమైందని వారు గుర్తు చేశారు. ఇలాంటి సమయంలో ఆంక్షలు సడలించడం రష్యాకు తప్పుడు సంకేతం పంపుతుందని పేర్కొన్నారు. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను రష్యాపై మరిన్ని కఠిన ఆంక్షలు విధించాలని డెమొక్రాట్లు డిమాండ్ చేశారు. లేకపోతే ఉక్రెయిన్ యుద్ధం కొనసాగి మరిన్ని ప్రాణ నష్టం జరుగుతుందని హెచ్చరించారు.అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు భారీగా పెరిగాయి. ఇంధన సరఫరాను పెంచి ధరల పెరుగుదలకు కళ్లం వేయాలన్న లక్ష్యంతో రష్యా, ఇరాన్ చమురుపై ఉన్న ఆంక్షలను గతనెలలో అమెరికా సడలించింది. ఫలితంగా దాదాపు 140 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు ప్రపంచ ఇంధన మార్కెట్లలో అందుబాటులోకి వచ్చింది. అప్పుడు కూడా సముద్రంలో ఉన్న నౌకల నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపింది. ఆ తర్వాత కొద్ది రోజులకే ఈ మినహాయింపులు ప్రపంచ దేశాలన్నింటికీ వర్తిస్తాయని వెల్లడించింది.

# మీరు ఉంటున్న అద్దె ఇల్లు కొనాలనుకుంటున్నారా

## ఈ విషయాలు తెలుసుకోండి!



అద్దె ఇంట్లో ఉంటూ అదే ఇంటిని సొంతం చేసుకోవాలని అనుకోవడం చాలామంది అద్దెదారుల కల. పెరుగుతున్న అద్దెల దృష్ట్యా, తెలిసిన పరిసరాల్లోనే స్థిరపడటం సౌకర్యవంతంగా అనిపించవచ్చు. అయితే, కేవలం ఆ ఇల్లు మీకు బాగా తెలుసు కదా అని గుడ్డిగా కొనుగోలు చేయడం ప్రమాదకరమని న్యాయ నిపుణులు హెచ్చరిస్తున్నారు.దీని గురించి మరిన్ని వివరాల్లోకి వెళ్తే..బెంగుళూరు వంటి మెట్రో నగరాల్లో అద్దెలు విపరీతంగా పెరుగుతున్న తరుణంలో, చాలామంది అద్దెదారులు తాము ఉంటున్న అపార్ట్‌మెంట్‌నే కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఉదాహరణకు, హెచ్ఎస్ఆర్ లేఅవుట్‌లో రూ. 23,000 అద్దె చెల్లిస్తున్న సందీప్ అనే వ్యక్తికి తన యజమాని ఆ ఇంటిని రూ. 80 లక్షలకు అమ్ముతానని ఆఫర్ ఇచ్చారు. ఇంటిపై ఉన్న మమకారంతో ఆయన కొనేయాలనుకున్నారు కానీ, లోతుగా విచారిస్తే ఆ ఆస్తిపై కోర్టు కేసులు ఉన్నాయని తేలింది. అందుకే అద్దెదారుల నియమాల (ఎవఖుత్ తీబశ్రీవం) ప్రకారం మీరు అద్దెదారుగా ఉన్నా, కొనుగోలుదారుగా మారేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి. **1. అసలైన మార్కెట్ విలువను తెలుసుకోండి**మీరు ఉంటున్న ఇల్లు కదా అని యజమాని చెప్పిన ధరకే కొనేయకండి. ఆ బిల్డింగ్ వయస్సు, ప్రస్తుత పరిస్థితిని బట్టి ధరను నిర్ణయించాలి. స్థానిక బ్రోకర్లను సంప్రదించి, అదే అపార్ట్‌మెంట్‌లో లేదా ఆ ఏరియాలో ఇటీవల జరిగిన రిజిస్ట్రేషన్ల వివరాలు సేకరించండి. కేవలం సౌకర్యం కోసం మార్కెట్ రేటు కంటే ఎక్కువ చెల్లించడం తెలివైన పని కాదు. **2. చట్టపరమైన హక్కులు ఇవే..**ఇంటి మొదటి యజమాని నుండి ప్రస్తుత సెల్లర్ వరకు యాజమాన్య గొలుసు స్పష్టంగా ఉందో లేదో తనిఖీ చేయాలి. సేల్ డీడ్, కన్వేయెన్స్ డీడ్ వంటి పత్రాలను సబ్-రిజిస్ట్రార్ కార్యాలయంలో స్వయంగా సరిచూసుకోవాలి. యజమాని ఇచ్చిన కాపీలపైనే ఆధారపడకుండా, సర్టిఫైడ్ కాపీలను స్వయంగా తీసుకోవడం ఉత్తమం. హోమ్ లోన్ తీసుకోవడం వల్ల బ్యాంక్ కూడా తన వంతుగా లీగల్ వెరిఫికేషన్ చేస్తుంది కాబట్టి మీకు అదనపు భద్రత లభిస్తుంది. **3. భవనం వయస్సు , భవిష్యత్తు ఖర్చులు**పాత అపార్ట్‌మెంట్‌లు తక్కువ ధరకు లభించినప్పటికీ, భవిష్యత్తులో మెయింటెనెన్స్ ఖర్చులు భారీగా ఉండవచ్చు. ఆ బిల్డింగ్ స్ట్రక్చరల్ లైఫ్ ఎంత? ఏదైనా రీడెవలప్‌మెంట్ ప్లాన్ ఉందా? అనేది ముందే తెలుసుకోవాలి. సొసైటీ మీటింగ్‌లలో పాల్గొని భవనం పరిస్థితిని ఆరా తీయండి. **4. కేసులు , అప్పులు లేవని నిర్ధారించుకోండి**ఆస్తిపై ఎటువంటి కోర్టు వివాదాలు లేవని నిర్ధారించుకోవడానికి యజమాని పేరు మీద కోర్టు రికార్డులను శోధించాలి. అలాగే, ఆ ఇంటిపై ఏవైనా బ్యాంక్ అప్పులు ఉన్నాయా అనేది ఎన్కంబరెన్స్ సర్టిఫికేట్ ద్వారా తనిఖీ చేయాలి. ఆస్తిపై ఎటువంటి క్లెయిమ్‌లు లేవని సేల్ డీడ్‌లో స్పష్టంగా పేర్కొనాలి.భావోద్వేగంతో కాకుండా వాస్తవాలతో ఆలోచించండిఅద్దె ఇంట్లో ఉండటం వల్ల మీకు ఆ ఇల్లు , పరిసరాలు బాగా తెలుస్తాయి, ఇది ఒక అడ్వాంటేజ్. కానీ ఇదే మీ జాగ్రత్తను తగ్గించకూడదు. అద్దెదారులుగా మీరు పాటించే రూల్స్ వేరు, కొనుగోలుదారుగా మీరు చేసే 'డ్యూ డిలిజెన్స్' వేరు. ధర విషయంలో బేరమాడండి, లీగల్ టైటిల్ క్లియర్ గా ఉంటేనే ముందడుగు వేయండి. బెంగళూరు వంటి నగరాల్లో ఇలాంటి విషయాల్లో జాగ్రత్త వహించడం ముఖ్యం. తద్వారా మీ కష్టార్జితం సురక్షితంగా ఉంటుంది , మీ సొంత ఇంటి కల నిజమైన సుఖాన్ని ఇస్తుంది.

# ముఖేశ్ అంబానీని దాటిన గౌతమ్ అదానీ

## ఆసియాలో అత్యంత ధనవంతుడిగా

## బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్ల జాబితాలో ఆసియాలో అత్యంత సంపన్నుడిగా గౌతమ్

## ముకేశ్ అంబానీని దాటి మొదటిస్థానంలో చేరుకున్న గౌతమ్ అదానీ

## ప్రపంచ కుబేరుల జాబితాలో 19వ స్థానంలో ఉన్న అదానీ



అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ ఆసియాలోనే అత్యంత ధనవంతుడిగా మరోసారి అవతరించారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీని వెనక్కి నెట్టి మొదటిస్థానంలోకి దూసుకెళ్లారు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, గౌతమ్ అదానీ సంపద 92.6 బిలియన్ డాలర్లు ఉంది. ముకేశ్ అంబానీ సంపద 90.8 బిలియన్ డాలర్లుగా ఉంది. పోర్ట్స్ నుంచి ఎనర్జీ వరకు విస్తరించిన అదానీ గ్రూప్ షేర్లకు మార్కెట్‌లో డిమాండ్ పెరిగింది.దేశంలోనే అతిపెద్ద ప్రైవేట్ ఓడరేవుల నెట్‌వర్క్, పునరుత్పాదక ఇంధనం, విమానాశ్రయాల నిర్వహణలో అదానీ గ్రూప్ దూసుకుపోతోంది. ముఖ్యంగా గ్రీన్ ఎనర్జీ రంగంలో అదానీ భారీ పెట్టుబడులు పెడుతోంది. దీంతో అదానీ గ్రూప్ మార్కెట్ విలువ 200 బిలియన్ డాలర్లు దాటింది. ఇక, అదానీ గ్రూప్ స్టాక్స్ కూడా ఇటీవల భారీగా పెరిగాయి. అలాగే, అదానీ పవర్ 1 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 2 శాతం, అదానీ ఎనర్జీ, అదానీ పోర్ట్స్ అండ్ సెజ్‌తో పాటు ఇతర కంపెనీల స్టాక్స్ నేటి ట్రేడింగ్‌లో లాభాల్లో కొనసాగుతున్నాయి. స్టాక్ ధరలు, వ్యాపార పనితీరు ఆధారంగా ఈ ర్యాంకుల్లో ఎప్పటికప్పుడు మార్పులు జరుగుతుంటాయి. అటు ప్రపంచ కుబేరుల జాబితాలో గౌతమ్ అదానీ 19వ స్థానంలో ఉన్నారు.ఇక ప్రపంచ స్థాయిలో చూస్తే!ఇదిలా ఉండగా, ప్రపంచ స్థాయిలో చూస్తే, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ అగ్రస్థానంలో కొనసాగుతున్నారు. ఆయన నికర సంపద సుమారు 656 బిలియన్ డాలర్లుగా ఉంది. అలాగే, గూగుల్ మాతృ సంస్థ ఆల్ఫాబెట్ సహ వ్యవస్థాపకుడు ల్యారీ పేజ్ 286 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలో నిలిచారు. అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ 269 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్నారు. అయితే, ప్రపంచ టాప్ 50 ధనవంతుల జాబితాలో భారత్ నుంచి ఉన్నవారు అదానీ, అంబానీ ఇద్దరే కావడం విశేషం.'హిండెన్‌బర్గ్ నివేదికతో అదానీ గ్రూప్‌నకు గట్టి దెబ్బ'గత దశాబ్దానికి పైగా అంబానీ భారతదేశంలో అత్యంత ధనవంతుడిగా కొనసాగారు. 2022లో అదానీ గ్రూప్ షేర్ల పెరుగుదలతో మొదటిసారి ఆయన అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. అయితే, అమెరికాకు చెందిన షార్ట్ సెల్లర్ సంస్థ హిండెన్‌బర్గ్ ఇచ్చిన నివేదికతో అదానీ గ్రూప్‌నకు భారీ దెబ్బ తగిలింది. దీంతో మార్కెట్ విలువలో 100 బిలియన్ డాలర్లకు పైగా నష్టం వాటిల్లింది. అనంతరం అంబానీ మళ్లీ టాప్ స్థానాన్ని దక్కించుకున్నారు. అలాగే, 2024 మధ్యకాలంలో మౌలిక వసతుల విస్తరణ, ఎనర్జీ రంగంలో పెట్టుబడులు పెరగడం వల్ల ఆయన కంపెనీల షేర్లు మళ్లీ పుంజుకున్నాయి. దీంతో అదానీ మళ్లీ అంబానీని అధిగమించారు. 2025లో కొంతకాలం అంబానీ తిరిగి టాప్‌లోకి వచ్చినా, ఈ నెలలో మళ్లీ అదానీ ముందంజలోకి వచ్చారు.ఆహారం, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లు, బిజినెస్ ఇంక్యుబేషన్ వంటి రంగాల్లో, డేటా సెంటర్లు, సిమెంట్, మీడియా, రోడ్లు, రైల్వేలు, రియల్ ఎస్టేట్, ఎఫ్ఎంసీజీ వంటి అనేక రంగాల్లో విస్తరించి ఉంది. ఇక భారత్ నుంచి చూస్తే, షాపూర్ మిస్త్రీ వారి కుటుంబం, సావిత్రి జిందాల్, లక్ష్మీ మిత్తల్, శివ్ నాడార్, , కుమార మంగళం బిర్లా, సునీల్ మిత్తల్ వారి కుటుంబం, రాధాకృష్ణ ధమానీ, అజీమ్ ప్రేమ్‌జీ బిలియనీర్ ఇండెక్స్‌లో కొనసాగుతున్నారు.గతేడాది, 2024-25 ఆర్థిక సంవత్సరంలో గౌతమ్ అదానీ మొత్తం రూ.10.41 కోట్ల వేతనం అందుకున్నారు. 2023-24లో ఆయన తీసుకున్న రూ.9.26 కోట్లతో పోలిస్తే అది 12% ఎక్కువ. అయితే పరిశ్రమ ప్రముఖులతో పాటు సొంత కంపెనీ ఎగ్జిక్యూటివ్‌ల వేతనం కంటే అదానీ తక్కువ అందుకున్నారు. ఇక, అదానీ కుమారుడు కరణ్ అదానీ, అదానీ పోర్ట్స్ నుంచి రూ.7.09 కోట్లు అందుకున్నారు.

# పెన్షనర్లు, ఉద్యోగులకు పెరగనున్న జీతాలు

## క్యాబినెట్ కీలక నిర్ణయాలు ఇవే!



కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు , పెన్షనర్లకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో డియర్నెస్ అలవెన్స్ పెంపునకు ఆమోదం లభించింది. దీంతో పాటు మరికొన్ని కీలక నిర్ణయాలకు కూడా క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న డీఏ హైక్ పై ఎట్టకేలకు స్పష్టత వచ్చింది. కేంద్ర క్యాబినెట్ తాజా సమావేశంలో కరువు భత్యం , కరువు ఉపశమనం (ఊ=)లను 2 శాతం పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ద్రవ్యోల్బణ పరిస్థితులకు అనుగుణంగా ప్రభుత్వం ప్రతి ఏటా జనవరి , జూలై నెలల్లో ఈ అలవెన్స్‌లను సవరిస్తూ ఉంటుంది. లేబర్ బ్యూరో విడుదల చేసే కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా ఈ పెంపును లెక్కిస్తారు.ఆలస్యమైనా అందిన ఊరటసాధారణంగా సెప్టెంబర్ ఆఖరులో లేదా అక్టోబర్ ప్రారంభంలో ప్రకటించాల్సిన ఈ పెంపు, ఈసారి కొంత ఆలస్యమైంది. దీంతో సెంట్రల్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ కాన్ఫెడరేషన్ ఆందోళన వ్యక్తం చేసింది. ఇప్పుడు ప్రభుత్వం అధికారికంగా 2 శాతం పెంపును ప్రకటించడంతో, ఉద్యోగుల జీతాలు , పెన్షనర్ల నెలవారీ పెన్షన్లలో పెరుగుదల కనిపించనుంది. ఏరియర్స్ కూడా త్వరలోనే జమ అయ్యే అవకాశం ఉంది.మహిళా రిజర్వేషన్ బిల్లుపై ప్రధాని వ్యాఖ్యలుక్యాబినెట్ సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇవ్వని పార్టీలు భవిష్యత్తులో రాజకీయ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. ప్రతిపక్షాల తీరు మహిళల పట్ల వారికున్న ప్రతికూల ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఈ విషయాన్ని గ్రామగ్రామానికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బిల్లును వ్యతిరేకించడం ద్వారా వారు దేశ మహిళలను ఓడించారని ప్రధాని మండిపడ్డారు.మరికొన్ని కీలక నిర్ణయాలుకేవలం డీఏ హైక్ మాత్రమే కాకుండా, దేశ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించి కూడా క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుందిసావరిన్ మ్యారిటైమ్ ఫండ్: భారతీయ నౌకలకు తక్కువ ధరకు ఇన్సూరెన్స్ కవరేజీని అందించే లక్ష్యంతో రూ. 13,000 కోట్లతో ఈ కొత్త నిధిని ఏర్పాటు చేశారు.పీఎం గ్రామ్ సడక్ యోజన : గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు ఈ పథకాన్ని 2028 వరకు పొడిగించారు. ఇందుకోసం అదనంగా రూ. 3,000 కోట్లు కేటాయించారు.పెరుగుతున్న ద్రవ్యోల్బణం నుండి రక్షణప్రస్తుత ధరల పెరుగుదల నేపథ్యంలో కేంద్రం ప్రకటించిన ఈ 2 శాతం డీఏ హైక్ ఉద్యోగులకు కొంత ఊరటనిస్తుంది. జీతంలో పెరుగుదల అనేది ఎప్పుడూ సానుకూల అంశమే అయినప్పటికీ, మార్కెట్లో పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఈ పెంపు సరిపోతుందా లేదా అనేది చర్చనీయాంశం. అయినప్పటికీ, పీఎం గ్రామ్ సడక్ యోజన పొడిగింపు , మ్యారిటైమ్ ఫండ్ ఏర్పాటు వంటి నిర్ణయాలు దేశ దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదపడతాయని చెప్పవచ్చు.

# "హోమ్ లోన్" ఎక్కువగా రావాలంటే




## ఈ "సీక్రెట్స్" తెలుసుకోవాల్సిందే!

## ఎక్కువ మొత్తంలో "హోమ్ లోన్" కావాలా

## ఈ టిప్స్‌తో మీ పని ఈజీ అవుతుందంటున్న నిపుణులు!

ఇటీవల కాలంలో చాలా మందిలో సొంతింటి ఆలోచన పెరిగింది. ఈ కలను సాకారం చేసుకునేందుకు ఎంతో శ్రమిస్తుంటారు. అయితే, ఇంటి పనిలోకి దిగాక ఖర్చు అంచనా వేసిన దానికంటే ఎక్కువగా అవుతుంటుంది. అప్పుడు చాలా మందికి ముందుగా గుర్తొచ్చేవి "హోమ్ లోన్స్". ఇందుకు తగ్గట్టే బ్యాంకులు, హోమ్ లోన్ కంపెనీలు రుణాలు ఇస్తుంటాయి. అయితే, మీరు తీసుకునే హోమ్ లోన్ అవసరమైనంత రావాలంటే ఏం చేయాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే లోన్ మొత్తం పెరుగుతుందో ఈ స్టోరీలో తెలుసుకుందాం.కొత్తగా ఇల్లు కట్టుకోవాలనే ఆలోచనలో ఉన్నవారు కొన్ని టిప్స్‌తో కావాల్సినంత హోమ్ లోన్ పొందవచ్చంటున్నారు ఆర్థిక నిపుణులు. అలాంటి వాటిల్లో కొన్నింటిని ఇప్పుడు చూద్దాం.క్రెడిట్ స్కోర్ 750+ ఉంటే :ప్రస్తుతం మీరు ఎలాంటి లోన్స్ తీసుకోవాలన్నా క్రెడిట్ స్కోర్ అనేది కీలకంగా మారింది. ముఖ్యంగా లోన్ల విషయంలో బ్యాంకులు లేదా హోమ్ లోన్ సంస్థలు ముందుగా క్రెడిట్ స్కోర్ చూస్తాయి. దీనితో మీ క్రెడిట్ హిస్టరీ, మీ ఆర్థిక అలవాట్లను పరిశీలిస్తాయి. అప్పుడు మీ క్రెడిట్ స్కోర్ 750+ లేదా అంతకంటే ఎక్కువ ఉంటే మీకు కావాల్సినంత హోమ్ లోన్ ఈజీగా వస్తుందంటున్నారు నిపుణులు. అలాగే, వడ్డీ రేటు కూడా తగ్గే ఛాన్స్ ఉంటుంది. మీ క్రెడిట్ స్కోర్ 800 దాటితే వడ్డీలో 0.5 శాతం వరకు తగ్గింపు కూడా లభిస్తుందని చెబుతున్నారు. ఇప్పటికే ఉన్న రుణాలకు సంబంధించిన ఈఎంఐలు, క్రెడిట్ కార్డు బిల్లులు సకాలంలో చెల్లించడం ద్వారా మంచి క్రెడిట్ స్కోర్ సాధించవచ్చంటున్నారు.**జాయింట్ లోన్ :**మీ కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తుంటే జాయింట్ లోన్ తీసుకోవచ్చు. దీని వల్ల ఎక్కువ మొత్తంలో లోన్ దక్కుతుంది. ఈ లోన్ మీ జీవిత భాగస్వామి, తల్లిదండ్రులు ఎవరితోనైనా కలిసి తీసుకోవచ్చు. ఇలా జాయింట్ లోన్ తీసుకోవడం వల్ల హోమ్ లోన్ త్వరగా రావడమే కాదు ఈఎంఐ భారం కూడా తగ్గుతుందంటున్నారు నిపుణులు. అలాగే, ఇద్దరికి ఆదాయపు పన్ను మినహాయింపు కూడా లభిస్తుందని చెబుతున్నారు.**ఎక్కువ వ్యవధి ఉండేలా :**మీకు పెద్ద మొత్తంలో లోన్ కావాల్సినప్పుడు తిరిగి చెల్లించే వ్యవధిని కూడా వీలైనంత ఎక్కువకాలం ఉండేలా చూసుకోవాలంటున్నారు. దీని వల్ల ఈఎంఐ భారం తగ్గి లోన్ మొత్తం పెరుగుతుందని సూచిస్తున్నారు. అయితే, ఇలాంటి టైమ్‌లో వడ్డీ మాత్రం కాస్త అధికంగానే ఉంటుందని గుర్తుంచుకోవాలి.**తక్కువ** :హోమ్ లోన్ ఎక్కువ మొత్తంలో రావాలంటే మీకు ఉన్న ఇతర అప్పులను క్లియర్ చేసుకోవడం బెటర్. ఇప్పటికే ఉన్న ఈఎంఐలు కొత్త లోన్‌కు అడ్డంకిగా మారే అవకాశం ఉంటుంది. ఇంకా క్లియర్‌గా చెప్పాలంటే ఆదాయంలో 40 శాతానికి మించి జుఏ×లు లేకుండా చూసుకోవాలి. మరీ తప్పనిసరి అయితే 50 శాతం వరకు ఈఎంఐలు ఉండొచ్చు.**ఇతర ఆదాయ మార్గాలు :**మీకు జీతంతోపాటు ఇతర ఆదాయ మార్గాలు ఉంటే వాటిని కూడా బ్యాంకుకు తెలియజేయాలి. అంటే ఉదాహరణకు ఇంటి రెంట్లు, బిజినెస్, వ్యవసాయం, వడ్డీలు ఇలా అన్ని రకాల ఆదాయ మార్గాలను లోన్ అప్లికేషన్‌లో పేర్కొనాలి. ఇవి కూడా మీరు లోన్ మొత్తం పెంచుకునేందుకు చాలా బాగా ఉపయోగపడతాయంటున్నారు ఆర్థిక నిపుణులు.చివరగా.. హోమ్ లోన్ అనేది సుదీర్ఘకాలం కొనసాగుతుంది. ఇది రుణగ్రహీత ఆర్థిక భవిష్యత్తును, ఆదాయాన్ని ప్రభావితం చేస్తుంది. కాబట్టి, హోమ్ లోన్ తీసుకునేవారు ఒకటికి రెండు సార్లు ఆలోచించి అవసరమైనంత మేరకే లోన్ తీసుకోవడం బెటర్ అంటున్నారు. అలాగే, పత్రాల విషయంలో కూడా జాగ్రత్తగా ఉండాలి. బ్యాంకులు లోన్ మంజూరు కోసం అనేక పత్రాలపై సంతకం తీసుకుంటాయి. అందుకే, సంతకం చేసే ముందు అన్ని పత్రాలను వివరంగా చదవాలి. నియమ నిబంధనలలో ఉన్న చిన్న పాయింటు కూడా భవిష్యత్తులో మీకు ఇబ్బంది కలిగించవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలంటున్నారు నిపుణులు.

# వైసీ స్టార్టప్ స్కూల్: లోకల్ ఫౌండర్లకు సరికొత్త ఊతం



ఈ రోజంతా వర్క్‌షాప్‌లు, నెట్‌వర్కింగ్ సెషన్లతో బిజీగా సాగనుంది. ప్రొడక్ట్-మార్కెట్ ఫిట్, హైరింగ్ స్ట్రాటజీల గురించి నిపుణులు లోతుగా వివరిస్తున్నారు. చాలామంది ఇక్కడ తమకు తోడుగా ఉండే కో-ఫౌండర్ల కోసం లేదా తొలి ఇంజనీరింగ్ టీమ్ కోసం వెతుకుతున్నారు. ఈ వాతావరణం భవిష్యత్తులో భారత్ నుంచి మరిన్ని యూనికార్న్ కంపెనీలు పుట్టుకురావడానికి పునాది వేస్తోంది. స్టార్టప్ ప్రయాణానికి కావాల్సిన అన్ని మెళకువలను ఈ ఈవెంట్ అందిస్తోంది.హైదరాబాద్, నోయిడా వంటి ప్రాంతీయ టెక్ హబ్‌లలో కూడా దీనిపై విపరీతమైన ఆసక్తి కనిపిస్తోంది. స్థానిక భాషల్లో అందుబాటులో ఉన్న గైడ్‌లు వివిధ ప్రాంతాల ఫౌండర్లకు ఈ గ్లోబల్ రిసోర్సెస్‌ను అర్థం చేసుకోవడంలో సాయపడుతున్నాయి. చాలామంది కార్పొరేట్ ఉద్యోగులు తమ ఉద్యోగాలకు స్వస్తి చెప్పి, సొంతంగా స్టార్టప్ ప్రారంభించేందుకు ఈ వేదికను ఉపయోగించుకుంటున్నారు. భారతీయ యువత ఆలోచనా విధానంలో వస్తున్న మార్పుకు ఇది నిదర్శనం.సెషన్లు జరుగుతుండగానే సోషల్ మీడియాలో లైవ్ అప్‌డేట్స్, రీల్స్ ట్రెండ్ అవుతున్నాయి. ఇది కేవలం ఒక ఈవెంట్ మాత్రమే కాదు, భారత భవిష్యత్తు కోసం సాగుతున్న ఒక ఉద్యమం. ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరూ తమ బిజినెస్ ఐడియాలను ఎలా ముందుకు తీసుకెళ్లాలో ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్‌తో వెనుతిరుగుతారు. ఇక్కడ నేర్చుకున్న పాఠాలు రాబోయే దశాబ్ద కాలంలో దేశ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేస్తాయి. బెంగళూరు మరోసారి దేశపు అసలైన స్టార్టప్ రాజధాని అని నిరూపించుకుంది.

Printed by : KomalaguntaNageswararao, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Owned by : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Printed at : Deepakroshan Graphics, Digital & Multicolour Printers, D.No.16-256/3,Up Stair,Near Hanuman Temple, Sankaraiah Buildings, Rayaji Street, Nellore,Sri Potti Sriramulu Nellore Dist, ANDHRAPRADESH PIN NO -524001
Published at : D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.
Editor : KALIKI UDAYKUMAR REDDY D.No. Lig1- 697, Kallurupalli Housing Board Colony, Nellore- 524004, S.P.S.R. Nellore District.